క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఈగల్ టీమ్ నూతన కమిటీని సోమవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్ల శివ శంకర్, ఉపాధ్యక్షుడిగా వల్లమల్ల శ్రవణ్‌కుమార్, యాట వంశీ,ప్రధానకార్యదర్శులుగా సబ్బుగాని సన్నీ, ఎర్ర చాణక్య, సహకార్యదర్శులుగా గోరుకంటి పవన్, కొత్త సందీప్, నల్లగంటి అంజయ్, కోశాధికారిగా అన్వర్, నారి శివ, సాంస్కృతిక కార్యదర్శులుగా అభిలాష్, నవీన్, రామచర్ల వంశీ, ప్రచార కార్యదర్శులుగా సబ్బుగాని సంజయ్, క్రీడల కార్యదర్శిగా మహ్మద్ నవాజ్, కార్యదర్శులుగా వినయ్, ముజుహిద్ అలీ, గౌరవ అధ్యక్షుడిగా ముప్పిడి శ్రీధర్, నల్ల ఉపేందర్, దొడ్డమోని శ్రీకాంత్, చేరాల శ్రీకాంత్, పానమోని సాయిరామ్, మైల మధు ఎన్నికయ్యారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉట్ల భిక్షం, యాదగిరి, రాజిరెడ్డి, అశోక్, పాపయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

ఈఎంటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని 108 వాహనంపై అత్యవసర సేవలు అందించేందుకు ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్) పోస్టుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న మంగళవారం 10 గంటలకు జిల్లా ఆస్పత్రి 108 కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు 9985226582, 8008935522 నంబర్లను సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనులపై ప్రచారం

రామన్నపేట : మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులపై సోమవారం బీఆర్‌ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి పనులపై రూపొందించిన కరపత్రాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, సంతోష్, ఆమేర్, రఘు, రాజు, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల దోపిడీ అరికట్టాలని వినతి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉన్న స్కానింగ్ సెంటర్ల దోపిడీని అరికట్టాలని కోరుతూ డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నిబంధనలను తుంగలో తొక్కి లాభార్జనే ధ్యేయంగా ప్రజలను దోచుకుంటున్నారన్నారు. స్కానింగ్ ధరల వివరాలు బోర్డులో పెట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మధుకృష్ణ, బాలకృష్ణ, అమరేందర్, వేణు ఉన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని..

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని సర్వే నంబర్ - 43లోని ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీజేపీ వార్డు అధ్యక్షుడు ఊదరి రంగయ్య, నాయకులు ఎర్ర నర్సింహ, పిల్ల బుచ్చయ్య, ఎర్ర గణేష్ పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని..

గుండాల : గుండాల-నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజు, సత్యనారాయణ, ఎండీ.ఖలీల్, బాలయ్య, భిక్షం పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాంలో జెడ్పీ పాఠశాలకు వెళ్లే దారిలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల ని కో రుతూ ఎస్‌ఎమ్‌సీ చైర్మన్ గడ్డం యాదగిరి సో మవారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతి ప త్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో డీఈఓ కల్యాణి, మమత, సదానందం, యూనీస్ అలీ, ప్రవీణ్, కొండల్, నరేష్, వెంకటేశం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారం గ్రామ శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని హనుమాన్ దేవాలయం వద్ద ఆల్టోకారు, మినీ పాల ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలోని వీరస్వామి, లింగస్వామిలతో పాటు కారులో ఉన్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి

భువనగిరి : కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సురేష్ అన్నారు. సోమవారం బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అవెస్ చిస్తీ, నరేష్, రాజు, సందీప్, బాలస్వామి, కొండల్, ఫయాజ్, శివ పాల్గొన్నారు.

శిలాఫలకానికే పరిమితం!

- మండలంలో ఐదు పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు
- ఉత్తటూరు, కొత్తగూడెం గ్రామాల్లో ప్రారంభం కాని పనులు



రామన్నపేట : కొత్తగూడెంలో పంచాయతీ భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం

రామన్నపేట : అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది మండలంలోని కొత్తగూడెం, ఉత్తటూరు గ్రామాల పంచాయతీ భవన నిర్మాణ పనుల పరిస్థితి. మండలంలో నూతనంగా ఏర్పడిన కొమ్మాయిగూడెం, కొత్తగూడెం, తుర్కపల్లి గ్రామాలతోపాటు, నీర్నెముల, ఉత్తటూరు గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి ఈ యేడాది ప్రారంభంలో ఒక్కో పంచాయతీ భవన నిర్మాణానికి ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ. 20లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. దీంతో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే కొమ్మాయిగూడెం పంచాయతీ భవన నిర్మాణపనులు పూర్తి కావొచ్చాయి. నీర్నెములలో పనులు చురుగ్గా సాగుతున్నాయి. తుర్కపల్లిలో ఇటీవలే పనులు ప్రారంభమయ్యాయి. కానీ కొత్తగూడెం, ఉత్తటూరు గ్రామాల పంచాయతీ భవన నిర్మాణ పనులు శిలాఫలకానికే పరిమితమయ్యాయి.

కారణాలు ఇవే..

ఎన్నికలు దగ్గర పడుతుండడంతో నిర్మాణ బాధ్యతలు తీసుకోవడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, అనువైన స్థలం లేక కొత్తగూడెం, ఉత్తటూరు గ్రామాల్లో పనులు మొదలు కాలేదు. కొత్తగూడెంలో భవన నిర్మాణ పనులు చేపట్టడానికి ఎవరూ ముందుకు రాకపోగా ఉత్తటూరు పాత పంచాయతీ భవన స్థలం ఇరుకుగా ఉండడం, గ్రామకంఠంలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేక పోవడంతో నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు.

> **రెండు గ్రామాల్లో పనులు ప్రారంభిస్తాం**
>
> 
>
> కొత్తగూడెం, ఉత్తటూరు పంచాయతీ భవనాల నిర్మాణపనులు ఒకటి రెండు రోజుల్లో ప్రారంభిస్తాం. మిగిలిన చోట్ల నిర్మాణపనులు వేగంగా నాణ్యతగా జరుగుతున్నాయి. పనులు పూర్తయిన వెంటనే ఎంబీ చేస్తున్నాం
>
> – బి.గాలయ్య,పీఆర్‌ఏఈ, రామన్నపేట

సంక్షేమం, అభివృద్ధే ఎజెండా : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

సాక్షి, యాదాద్రి : వచ్చే ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధే ఎజెండాగా ముందుకెళ్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం సీఎం కేసీఆర్ భువనగిరి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు రెండు సార్లు ఆశీర్వదించడంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మూడో సారి టికెట్ దక్కిందన్నారు. సాగు, తాగునీరు, ఉపాధి అవకాశాల మెరుగుకు కృషి చేస్తానన్నారు. భువనగిరి, పోచంపల్లి మున్సిపాలిటీలను అభివృద్ధి చేసి సుందర పట్టణాలుగా తీర్చిదిద్దుతున్నానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి కాల్వలను పూర్తి చేసి, నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కేటీఆర్ ఇచ్చిన హెచ్‌ఎండీఏ నిధులతో నియోజకవర్గంలో చేపట్టిన కోట్లాది రూపాయల పనుల్లో కొన్ని పూర్తి కాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. మరో సారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటా : ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

సాక్షి, యాదాద్రి : వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరపున తనకు పోటీ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు రుణపడి ఉంటానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా తనను ప్రకటించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తన బిడ్డగా నన్ను ఆశీర్వదించి మరోసారి టికెట్ ఇచ్చారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మరోసారి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాగు, తాగునీరు, మౌలిక వసతుల కల్పన, యాదాద్రి అభివృద్ధి, ఆసరా పింఛన్‌లు, రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా, 24గంటల విద్యుత్ వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిస్తే మరోసారి ఆలేరు నుంచి విజయం సాధిస్తానన్నారు. మరోసారి గెలిపిస్తే నియోజకవర్గంలో ఇంకా చేయాల్సిన పనులతో పాటు పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయించి ఆ పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

హుస్సేన్‌సాగర్ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భువనగిరి, బీబీనగర్ చెరువుల సుందరీకరణ పనులకు శంకుస్థాపన



భువనగిరి పెద్ద చెరువు కట్ట పై సుందరీకరణ పనులకు శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి, బీబీనగర్ : హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ ట్యాంక్‌బండ్ తరహాలో భువనగిరి, బీబీనగర్ పెద్ద చెరువులను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టిన భువనగిరి పెద్దచెరువు, బీబీనగర్ చెరువు సుందరీకరణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి పక్కనే ఉన్న భువనగిరి, బీబీనగర్ చెరువు కట్టలను హుస్సేన్‌సాగర్ ట్యాంక్‌బండ్‌లా తీర్చిదిద్దుతామన్నారు. దీంతో పాటు వాకింగ్ ట్రాక్‌లు, జిమ్‌లు, పిల్లల కోసం క్రీడాపరికరాలు, ఆహ్లాదం పంచేందుకు పార్కులు, గ్రీనరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో రెండు చెరువులకు మహర్దశ చేకూరనుందన్నారు. భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ కమిషనర్ అరవింద్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య,ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, డీసీహెచ్‌ఎస్ చిన్ననాయక్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు ఏవీ కిరణ్‌కుమార్, జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, గోమారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. బీబీనగర్‌లో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీవాణి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్, హెచ్‌ఎండీఏ అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్‌సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

భువనగిరి అర్బన్ కాలనీలో రూ. 1.45 కోట్లతో నిర్మించనున్న అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రికి ప్రభుత్వం అందజేసిన 108 అంబులెన్స్‌ను జెడ్పీ చైర్మన్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



భువనగిరి : మాట్లాడుతున్న అవినాష్ జాదవ్



ఆలేరురూరల్ : సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు



తుర్కపల్లి: మాట్లాడుతున్న చంద్రుల మణి

భువనగిరి : వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కర్ణాటక రాష్ట్ర చించోలి నియోజకవర్గ శాసన సభ్యుడు అవినాష్ జాదవ్ అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని పీఏసీఎస్‌ను సందర్శించి రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ, ఎరువులను ధరలను పరిశీలించారు. అనంతరం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్ రత్నపురం బలరాం, పార్టీ పట్టణ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్‌రావు, ఉడుత భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య శ్రీనివాస్, ఉపేందర్, నర్సింహ, పుల్ల శివ, కపిల్, శ్రీశైలం, సంతోష్, శేఖర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

తుర్కపల్లి: బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కర్ణాటక ఎమ్మెల్యే చంద్రులమణి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని దయ్యంబండ తండాలో ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తెలంగాణ సర్కార్ పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. అనంతరం తండాలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న మడోత్ రాంలా రిపోర్టులు పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, సూదగాని హరిశంకర్, పార్టీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేశ్, నరేందర్‌నాయక్, రమేశ్ నాయక్, భాస్కర్, నర్సింహులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఆలేరురూరల్ : వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కర్ణాటక రాష్ట్రం షిరాహట్టి ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు కె.లమాని అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏఎస్‌ఆర్ గార్డెన్‌లో ప్రవాస్ యోజనలో భాగంగా నిర్వహించిన బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యారని ఆరోపించారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, సుదగాని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బడుగు జాహంగీర్, దూసరి రాఘవేంద్ర, మహేష్, బందె సుభాష్, భాస్కర్, సందీప్ పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వెంకబావితండా గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణ పనులకు సోమవారం సర్పంచ్ పాండురంగం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, శ్రీను, రఘు, గాంస్య, మంజుల, సుశీల, సూజాత, రమావత్‌లాల్, జానయ్య పాల్గొన్నారు.

తుమ్మల నర్సయ్యకు నివాళి

భువనగిరి : వలిగొండ మండలంలోని నరసాయగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య ఇటీవల మృతి చెందాడు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, బొల్ల శ్రీనివాస్,పనుమటి మమత నరేందర్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, ఎమ్మె లింగ స్వామి, కిష్టయ్య పాల్గొన్నారు.

డప్పుల పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పలువురు దళితులకు సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ డ ప్పులను అందజేశారు. కార్యక్రమంలో లచ్చ య్య, నర్సింహులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీలో అర్హులకు అన్యాయం

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు అన్యాయం జరిగిందని బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగు నవీన్‌కుమార్ ఆరోపించారు. సోమవారం బహదూర్‌పేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎలాంటి సర్వేలు చేయకుండా గతంలో లబ్ధి పొందిన వారికే ఇళ్ల స్థలాల పట్టాలు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిమల్లయ్య, సంగి రంజిత్, నీలం కార్తీక్, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల చట్టాలపై అవగాహన

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమ చట్టాలపై సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మహబూబ్ అలీ పాల్గొన్నారు.

డీఎల్‌పీఓ విచారణ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూర్ గ్రామంలో ఉన్న ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ యాజమాన్యం గ్రామ పంచాయతీకి ట్యాక్స్ లు కట్టడం లేదని గ్రామానికి చెందిన గుర్రం మహేందర్, గుండ్లపల్లి క్రిష్ణ ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం పెద్దకందుకూరు గ్రామంలో డీఎల్‌పీఓ కొమ్మగల యాదగిరి విచారణ చేపట్టారు. పరిశ్రమ యాజమాన్యాన్ని గ్రామ పంచాయతీకి పిలిచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, పంచాయతీ సెక్రటరీ కవిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు

సాక్షి నెట్‌వర్క్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను సోమవారం ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించారు. భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా గాదరి కిశోర్‌కుమార్‌లను ప్రకటించడం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు.



భువనగిరి : నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



యాదగిరిగుట్ట : స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు



రామన్నపేట : బాణసంచా కాలుస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చౌటుప్పల్ : బాణసంచా కాలుస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మోత్కూరు : సంబరాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయను : ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : సీఎం కేసీఆర్‌కు తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం సీఎం కేసీఆర్ మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టికెట్ దక్కడం సంతోషంగా ఉందన్నారు. మరోసారి విజయం సాధిస్తే మంత్రి కావాలన్న ఆశ ఏ మాత్రం లేదని, ఎమ్మెల్యేగానే ప్రజలకు సేవ చేసుకుంటానన్నారు. ఇప్పటి వరకు సుమారుగా రూ.500ల కోట్లు నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించామని మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు పోటీకి వచ్చిన గెలుపు మాత్రం బీఆర్‌ఎస్‌దేనని అన్నారు. కేసీఆర్ అప్పగించిన ప్రతి పనిని విజయవంతంగా పూర్తి చేశాను. ఆ నమ్మకమే ఈ ఎన్నికల్లో నాకు అండగా నిలుస్తుందన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి రాజారామ్ అన్నారు. సోమవారం మండలంలోని సర్వేపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు.ఆయన వెంట ఎంపీడీఓ బండారు యాదగిరి, ఎంపీఓ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి సోలిపురం దామోదర్ రెడి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి బోయిని మధు కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. సోమవారం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ 2006-07 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ .52వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ, లింగారెడ్డి, నరేశ్, వివాజీ, రేణుక, శ్యామల, జ్యోతి, మాధవరావు, కిరణ్, లింగస్వామి పాల్గొన్నారు.

భువనగిరి : వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన కర్రె స్వామి ఇటీవల మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ నాయకులు పచ్చిపట్ల శివరాజ్‌గౌడ్ మృతుడి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పల్లపు శిరిష కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, కృష్ణారెడ్డి, రాగీరు బాలకృష్ణ, వనగంటి వెంకటేశం యాదవ్, గోర్ల మల్లేష్, బండారు సుధీర్, రాగీరు లింగస్వామి, బండారు ప్రభాకర్, సాయికుమార్, అఖిల్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన నారసింహ హోమం



రాజాపేట : హోమం నిర్వహిస్తున్న పూజారులు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సోమవారం సుదర్శన నారసింహ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంగవెల్లి చైతన్య విశ్వక్సేన ఆరాధన, సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెజుగం సంతోష్, నంగునూరి ప్రభాకర్, కృష్ణమూర్తి దంపతులు హోమం నిర్వహించారు. దాత నంగునూరి ప్రభాకర్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి, పులిగిల్ల నర్సింహులు, బల్ల దామోదర్, బిర్రు సుదర్శన్, బెజుగం నాగభూషణం, ఊట్కూరి శ్రీనివాస్‌గౌడ్, బెజుగం భాస్కర్, శ్రీనివాస్, బుడుమ సత్యనారాయణ, మాడిశెట్టి సత్యనారాయణ, పెంట సత్యనారాయణ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీగణపతి హోమం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని సాయిబృందావనంలో సోమవారం శ్రీ అష్టభుజి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ వ్యవస్థాపకులు ఘంటా నారాయణస్వామిజీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో దశ మహా విద్యా దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా సోమవారం వివిధ దేవతల విగ్రహాలను సిద్ధగురు రమణానంద మహర్షి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, శివపుత్రిక, బలరాంరెడ్డి, వీరప్రసాద్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన నాగేంద్రస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవగిరి సంతోషశివాచార్య అర్చకత్వంలో యంత్రస్థాపన చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఉత్సవ నిర్వాహకులు తూడి మురళీధర్, సందీప్, సంజయ్, వనం సత్తయ్య వార్డుసభ్యుడు నకిరేకంటి ఎల్లయ్య, జినుక శాంతిశేఖర్, మండల సరితనర్సింహ పాల్గొన్నారు.

ఆలేరు కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు



దరఖాస్తును చూపుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ కోసం టీపీసీసీ కార్యదర్శి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగాం ఉపేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పార్టీ మారకుండా కాంగ్రెస్ కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నానని తెలిపారు. కార్మికులు, నిరుపేదలు, విద్యార్థుల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని చెప్పారు. తప్పనిసరిగా తనకు టికెట్ వస్తుందని నమ్మకం ఉందన్నారు. పార్టీలో సీనియర్ నేతనైన తనకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కె.జానారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీస్సులు ఉంటాయన్నారు.

ఉద్యమకారులకు కేసీఆర్ అండ

భువనగిరి : తెలంగాణ రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తున్నారని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలోని సాయిగణేష్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన సేవలను గుర్తించి వలిగొండ, రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రులు నిరంజన్ రెడ్డి , జగదీష్ రెడ్డికి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని దోసూరి ప్రతాప్ రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించే ప్రమాణ స్వీకార మహోత్సవానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, మండల రైతుబంధు సమితి కన్వీనర్ పనుమటి మమత నరేందర్ రెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, శివశాంత్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, కిరణ్ రెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, శ్రీనివాసులు, ఉపేందర్ రెడ్డి, బాలనర్సింహ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో సోమవారం నాగుల పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పుట్ట వద్ద మహిళలు పసుపు, కుంకుమ చల్లి, పాలు పోసి, గుడ్లు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు.



యాదగిరిగుట్ట : పూజలు చేస్తున్న మహిళలు



భువనగిరి : పచ్చలకట్ట సోమేశ్వరాలయం వద్ద..



భూదాన్‌పోచంపల్లి లో..